




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 01, అక్టోబర్ 2025

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బిఆర్ఎస్ దే గెలుపు

### మాజీ మంత్రి వనమా



- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జి వనమా పిలుపు
- నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో క్యాడర్ కు దిశా నిర్దేశం

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , సూర్య (మేజర్ న్యూస్ ) – స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి, అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు కృషి చేయాలని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు, అభిమానుల విస్తృత స్థాయి సమావేశం పాత పాల్వంచలోని మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు నివాసంలో జరిగింది.ఈ సమావేశానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రాలుగా ఎంచుకొని, ప్రజలకు గత పది ఏళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పార్టీ అధినేత కేసీఆర్ సారథ్యంలో జరిగిన మేలు, అందిన సంక్షేమ ఫలాలను, ప్రయోజనాలను వివరించి,బి ఆర్ ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిషలు పాటుపడాలని వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీగా చర్యలు





స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

4 లో..

ఖమ్మం సూర్య బ్యూరో : ఖమ్మం జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు.

# భద్రాచలం వద్ద పోటెత్తిన గోదావరి

- భద్రాచలం వద్ద 50 అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్న గోదావరి...
- మంగళవారం ఉదయం12 గంటల కే మొదటి ప్రమాద హెచ్చరిక జారి చేసిన కలెక్టర్...
- అప్రమత్తమైన ప్రభుత్వ అధికార యంత్రాంగం...



2 లో..

## సర్దార్ పటేల్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ను ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల



## ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

### రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) – ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి , గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.



4 లో..

## యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం

### ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



2 లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను, అన్ని వర్గాల వారిని ఇబ్బందుల గురి చేస్తున్న తీరును గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లో తులం బంగారం ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోలేదని, నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల భృతి ఇస్తానని ప్రకటించి, అసలు ఆ విషయాన్ని వదిలేసారని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన కేసీఆర్ కిట్టును కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు .రైతులకు రైతు బంధు ఇవ్వడంలేదని ,రుణమాఫీ కూడా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను, ప్రతి రైతు కుటుంబాన్ని కలుసుకొని కార్యకర్తలు, నాయకులు తెలియజేయాలని వనమా కోరారు.యూరియా తగినంతగా సరఫరా చేయకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను కూడా ప్రధానంగా గ్రామాల్లో కీలక అంశంగా తీసుకొని కార్యకర్తలు నాయకులు రైతులను చైతన్యవంతులు చేసి బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పాటుపడాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అలుపెరగని పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క విధానాలను ఎండగడుతూ... ప్రజల్లో గత పదిఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో సీఎం కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, ప్రస్తుత పాలకులతో పోల్చి చూపిస్తూ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులను కార్యకర్తలు నాయకులు సైనికుల్లా కష్టపడి గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు . రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ,ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార పార్టీ బెదిరింపులకు లొంగ వద్దనీ బి ఆర్ ఎస్ పార్టీ క్యాడర్ కు ఎల్లప్పుడూ మీ వనమా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లిసీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు,కొత్తగూడెం నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, కొత్తగూడెం మున్సిపల్ ఎక్స్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి,వైస్ చైర్మన్ వేల్పుల దాము,పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం మల్లెల శ్రీరామ్ మూర్తి, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు,ఉర్దూగర్ మాజీ చైర్మన్ %ంఎ% అన్వర్ పాషా,బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సంకుబాపన అనుదీప్,మాజీ ఎంపీలు బాదావత్ శాంతి, భూక్యా సోనా,మడివి సరస్వతి, బిఆర్ఎస్ నాయకులు మల్లెల రవిచంద్ర,కనగాల బాలకృష్ణ, డిష్ నాయుడు, సుజాతనగర్ మండల కార్యదర్శి సత్యనారాయణ (సంపూ),పాల్వంచ టౌన్ బిఆర్ఎస్వి అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్,పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల,ఇంటర్నేషనల్ టైక్వాండో ప్లేయర్ కరాటే సింధు తపస్వి,జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్, నవతన్,వీర్రాజు,కొత్వాల సత్యనారాయణ,ముత్యాల ప్రవీణ్,తెలంగాణ సురేష్, చందు నాయక్,బత్తుల నాగరాజు,ఆర్కే,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేణు,ప్రసాద్ అదేవిధంగా గ్రామాల నుంచి తరలివచ్చిన అనేకమంది నాయకులు, కార్యకర్తలు వనమా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద పోటెత్తిన గోదావరి



భద్రాచలం,ి సూర్య (మేజర్ న్యూస్ ):
-భద్రాచలం వద్ద పోటెత్తిన గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది... మంగళవారం ఉదయం 12 గంటలకు 47.10 అడుగుల కు చేరువై11 లక్షల3 వేల 210 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప యణం చేయగా మొదటి ప్రమాద హెచ్చరికను జిల్లా కలెక్టర్ జారీ చేశారు.. భద్రాచలం వద్ద గోదావరి ఉదయం నుండి క్రమ క్రమంగా పెరుగుతూ వచ్చి మధ్యాహ్నం 3 గంటల వరకు 48 అడుగుల ఎత్తులో ప్రవహించిన గోదావరి సాయంత్రం 7 గంటల వరకు 50 అడుగులకువద్ద కొనసాగుతూ 12 లక్షల 51,వేల 999 క్యూ చెక్కుల వరద ప్రవహిస్తూ గోదారి ఉగ్రరూపం దాల్చింది.గోదావరి నది ఎగువ భాగంలోఉన్న లక్ష్మీ బ్యారేజ్ , శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, సరస్వతి బ్యారేజ్, మేడిగడ్డలోని గోదావరి ఉపనదులు తో పలు ప్రాజెక్టులు పొంగి భారీగా వరద నీరు దిగువ ప్రాంతానికి విడుదల చేయడంతో ఈ క్రమంలో భద్రాచలం వద్ద మంగళవారం మధ్యాహ్నం గోదావరి వరద 50 అడుగులు చేరు కుంది. గోదావరి 53 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. తర్వాత బుధవారం ఉదయం నుంచి గోదావరి పెరగడం ఆగి స్వల్పంగా తగ్గుముఖం పడుతుందని అంచనా." వేస్తున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూగోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముప్పు ముంపు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆస్తి నష్టం పశు నష్టం ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ప్రజలు ఎటువంటి అధర్యం పడవద్దని అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు గోదావరి వర్గాల పరిస్థితిని వంచన వేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లు సంప్రదించాలని పేర్కొన్నారు. అప్రమత్తమైన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాల జాబితాను సిద్ధం చేయగా ఆ గ్రామాలను తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి ఆగ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాలారులు చాపల వేటకు వెళ్లవద్దని కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. అలాగే గోదావరి వైపు ప్రజలు ఎవరు వెళ్లకుండా భా రికే డ్లు ఏర్పాటు చేసి చేశారు.గోదావరి నీటిమట్టం పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిన్లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు. ముందే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్ డ్రిల్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మై క ల్ల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లోనే భద్రాచలం వచ్చే భక్తులు స్నానాలు చేసే విధంగా,బతుకమ్మలను నిమజ్జనం చేసే విధంగా పర్యవేక్షిస్తున్నారు. గోదావరి పరివాక ప్రాంతం వైపు పలు చోట్లకు సెల్ఫీలు వీడియోలు రీల్స్ అంటూ యువత ఎవ్వరూ గోదారి వైపు వెళ్ళవద్దు అని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపీపీ స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసీ, 100 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేసారు. నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 01, అక్టోబర్ 2025

# సన్మార్గంలో నడిచేందుకు ఉత్సావాలు దోహదపడతాయి

- పేదవర్గాలను పండుగల సంతోషంలో భాగస్వామ్యం చేద్దాం
- అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని







కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్ ) – పండుగ ఉత్సావాలు యువతను సన్మార్గంలో నడిపించేందుకు, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ, పరిసర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించి మంటపాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాపితంగా మహిళలు బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా జరుపుకున్నారని, అదేస్థాయిలో దసరా ఉత్సావాలు, జమ్మిపూజ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సావాల నిర్వహణ భాధ్యతను యువత నిర్వహించడం అభినందనీయమని, గతంకంటే రెట్టింపు ఉత్సాహంతో గణేష్, దేవీశరన్నవరాతి ఉత్సావాలు జరుగుతుండడం శుభపరిణామమని అన్నారు. పండుగ ఉత్సావాల్లో, సంతోషంలో పేదవర్గాలను భాగస్వామ్యం చేసేందుకు ఉన్నతవర్గాలు ముందుకు రావాలని సూచించారు. ఉత్సావాలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ఆకలితీర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, గడ్డం ప్రభాకర్, సతీష్ బాబు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తాం

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు.




అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–సిపిఐ పార్టీ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు అమృతం వెంకటేశ్వరరావు హాజరై సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి పోటీలో ఉంటామని ఆయన అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు పంచాయతీ ఎన్నికల్లో అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,పోటీచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పొత్తుల్లో భాగంగా కమ్యూనిస్టు పార్టీ తో కలిసి వచ్చే లౌకిక శక్తుల తోటి కలిసి పని చేస్తామని, లేనియెడల కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని వారు అన్నారు, దీనికి సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు అందరూ కంకణ బద్ధులై పనిచేసి ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీలతో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, వేల్పుల మల్లికార్జున్,మేలాపురం సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, తెల్ల వెంకటరమణ, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, కొండపర్తి ప్రసాద్, అక్కినపల్లి నాగేంద్రబాబు, కొమ్ము రాజు, కణితం ఉపేందర్, చింతల రమేష్, ఉక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడే మెగా రక్త దాన శిబిరం



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )–అశ్వరావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 1 రక్తదాన దినోత్సవ సందర్భంగా అశ్వరావుపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. అశ్వరావుపేట లైన్స్ క్లబ్ కి 40 సంవత్సరాల చరిత్ర ఉందని లైన్స్ క్లబ్ ద్వారాగా అనేక సేవా కార్యక్రమాలు మరియు డయాబెటిస్ ఉచిత కంటి ఆపరేషన్లు మరియు గోశాలలు బస్టాండ్లు కరోనా టైం లో మరెన్నో కార్యక్రమాలు చేశారు ఇందులో భాగంగా అక్టోబర్ ఒకటో తారీఖున మెగా రక్తదాన శిబిరం కండక్ట్ చేసి రక్తదానం మరొకరికి ప్రాణాధారం కావాలనే యోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు తెలిపారు. సెక్రెటరీ బలమూరి సూర్యారావు ట్రెజరర్ జూపల్లి రామారావుమరియు సీనియర్ లైన్ కోటగిరి మోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొని అక్టోబర్ 1 రక్తదాన కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకున్నారు.

## గాంధీ జయంతికి జీవహింస నిషేధం

- చికెన్,మటన్,చేపలు విక్రయిస్తే కఠిన చర్యలు
- మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )– అశ్వారావుపేట చికెన్ మటన్ చేపలు వ్యాపారస్తులకు మున్సిపల్ సిబ్బంది నోటీసులు అందచేశారు.గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో చికెన్ మటన్ చేపల దుకాణదారులు, ఎటువంటి జరుపరాలని షాపులు మూసివేసి ఉంచాలని ఒకవేళ నిబంధనలు అతిక్రమించి దుకాణాలు తెరిచి మాంసం చేపలు విక్రయించినట్లయితే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయని మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు హెచ్చరించారు.



## రాజకీయాలలోకి రంగప్రవేశం చేయనున్న యువ న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ పట్టణ సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్న పట్టణ యువ న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ న్యాయ రంగంలోనే కాకుండా రాజకీయాలలో కూడా రాణించాలని దృఢమైన సంకల్పంతో త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయనున్నారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ ప్రస్తుత రాజకీయాలలో యువత పాత్ర చాలా కీలకమైందని ప్రజా సమస్యల పరిష్కారానికి యువత నడుం బిగించాలని ఆయన పిలుపునిస్తూ ప్రజాసేవ చేయడం కోసం రాజకీయమే సరైన మార్గమని భవాని అన్నారు ప్రజల ఆయుధమైన ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని న్యాయానికి పట్టం కట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు ఈ దిశలోనే రానున్న ఎన్నికలలో యువతీ యువకులు ప్రజాక్షేత్రంలో నిలవాలని ఆయన తెలిపారు.

## మాజీ జెడ్పిటిసి పైడిని సన్మానించిన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గత ఎనిమిది రోజులుగా భక్తుల పూజలను అందుకుంటున్న అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను మాజీ జెడ్పిటిసి పైడి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ధారా ప్రసాద్, దార రుద్ర రావు,ధారా నాగ రాంబాబు, కంభంపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు..



# స్థానిక ఎన్నికల్లో విజయం మనదే

- ఎమ్మెల్యే జారే నారాయణ అధ్యక్షతన చంద్రుగుండలో స్థానిక ఎన్నికల సన్నాహాక సమావేశం
- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తా చాటాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు.అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ కళ్యాణమండపంలో దారం గోవింద రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన స్థానిక సంస్థల సన్నాహాక సమావేశానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిలధులను ఉద్దేశించి నాగా సీతారాములు మాట్లాడుతు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీల అమలతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడ అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉదన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి యావత్ తెలంగాణను మోసం చేసిన బిఆర్ఎస్, కేంద్రం నుండి నిధులు కేటాయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్న బీజేపీ లను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబారాన్ని అంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

-వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు
-బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ బస్తి లోని తాటిపల్లి ఎంక్లేవ్లో గల తాటిపల్లి శంకరబాబు-రాజేశ్వరి స్వగృహంలో బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు



ఆటపాటలతో, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని ప్రముఖ వస్త్రాలయం వసుంధర షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బతుకమ్మ విజేతలు మొదటి విజేత ఎస్. లావణ్యకు రూ. 10 వేల విలువ గల చీర, 2వ బహుమతి బొల్లం నర్సమ్మకు రూ.5వేల విలువ గల చీర, 3వ బహుమతి బొడ్ల జ్యోతికి రూ.3 వేల విలువ గల చీర, కొల్లు నాగమణి, బోగా పద్మావతిలకు కన్సోలేషన్ ప్రైజెస్ ను అందచేశారు. ఈ పోటీలకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. లావణ్య, కోనేరు దివ్య, ఉమెన్స్ కాలేజ్ లెక్చరర్ కె.లావణ్య, డాక్టర్ వందనపు స్వప్నలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మీ, కంభంపాటి



కౌస్తుభమణి, గునిపాటి గిరిజ, చారుగుండ్ల ఉమాసుందరి, పల్లపోతు కవితాలక్ష్మీ, చిత్తలూరి ఆదిలక్ష్మీ, మిట్టపల్లి కుమారి, బోగా పద్మావతి, బోగా మాధవి, పసుమర్తి వాసవి, అత్తులూరి పార్వతి, తెరాల శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ..జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపిటిసి రెండు విడతలుగా మరియు గ్రామపంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి , ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపిటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు , ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## కోటి విలువ గల గంజాయి పట్టివేత

- గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్
- ఎస్సై మేడ ప్రసాద్ ని అభినందించిన పోలీస్ అధికారులు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ సమీపంలో ఎస్సై మేడ ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణా పై విశ్వనియత సమాచారం మేరకు సోమవారం మాటు వేసి మెరుపు దాడులు నిర్వహించారు. చింతూరు నుండి హర్యానాకు చెందిన హెచ్ఆర్ 33 బి 6330 కారుతో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, మంగళవారం పాల్వంచ సి ఐ సతీష్ సమక్షంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టు పడడం జరిగిందని తెలిపారు. గంజాయి సుమారు 204.930 కిలోలుగా దీని విలువ సుమారు కోటి రూపాయల పైగా ఉంటుందని తెలిపారు ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు తరలించారు.ఎస్సై మేడ ప్రసాద్ ఎస్సై నాగభిక్షం సిబ్బంది ని అభినందించినారు.

## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపిపి స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసీ, 100 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆళ్ళపాడు విద్యార్థిని



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మొండితోక అప్జల్ కుమార్తె దీపిక ఎంబీబీఎస్ సీటు సాధించింది. నీట్ పరీక్షల్లో ప్రతిభను చాటడంతో రెండవ విడత కౌన్సిలింగ్ లో కరీంనగర్ లోని ఫాతిమా కళాశాలలో సీటు వచ్చింది. పేద కుటుంబ నేపథ్యమైనా, పట్టుదలతో కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో దీపికను మండల ప్రజలు, అధికారులు అభినందిస్తున్నారు.

## ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

### ఆదర్శంగా నిలిచిన చేకూరి కుటుంబ సభ్యులు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** :చనిపోయిన కొద్ది సమయంలోనే తన తండ్రి నేత్రాలను నేత్రాన్నిధికి దానం చేసిన మృతుడు కుటుంబ సభ్యులు సభ్యులు గ్రామ ప్రజలకు బంధువులకు ఆదర్శంగా నిలిచారు పూర్తి వివరాల్లోకి వెళితే ఎదలాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమల్ల గ్రామానికి చెందిన చేకూరు తిరుపతయ్య వయస్సు 75 అనారోగ్య కారణంగా సోమవారం తెల్లవారుజామున గ్రామంలో మృతి చెందడం జరిగింది తిరుపతయ్య బతికి ఉన్న సమయంలో నిత్యం తన వంతు పరోపకారం చేయిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు అయితే తన తండ్రి చనిపోయిన తర్వాత సైతం అదే వారు వాడి కొనసాగించాలని ఉద్దేశంతో మృతుడి కుమారులు చేకూరి గోపాలరావు నాగేశ్వరరావు నరేంద్ర కుమార్ కుమార్ కాంపాటి పుల్లమ్మ లు తమ పూర్తి అంగీకారంతో కొట్టా సరిత లయన్స్ క్లబ్ నల్గొండ వారి ప్రోత్సాహంతో చనిపోయిన కొద్ది వ్యవధిలోని ఖమ్మం నేతల నిధికి తన తండ్రి నేత్రాలను దానం చేశారు మృతుడు కుమారులు తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు బంధువులు మృతుడు కుటుంబ సభ్యుల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గా దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**కల్లూరు సెప్టెంబర్30(సూర్య న్యూస్) :** కల్లూరు శ్రీ మారెమ్మ ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 9వ రోజు అమ్మవారిని శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. అర్చకులు వై.సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, ధూప దీప నీరాజనం, నక్షత్ర హారతి నీరాజనం పూజలు జరిపారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** బలుసుపాటి సుబ్బారావు స్వరూప ల కుమార్తె చిరంజీవి మైత్రియ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ లు పండ్లు స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన సుబ్బారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మైత్రియ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసారు. ఆదరణ సేవా ఫౌండేషన్కు ఆర్థిక సహాయం అందజేయ దలచిన వారు 9963115303 ఈ నెంబర్లో సంప్రదించగలరు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

### దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానోత్సవం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని శ్రీ సాయి బృందావన కాలనీ లో బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పూలక్క తీరుతో పేర్చిన బతుకమ్మలకు గాను దండి భాస్కర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానోత్సవం చేశారు. దీనికి సిపిఐ నాయకులు దండి రంగారావు ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. అలాగే వెంకట సుధా నగర్ రోడ్ నెంబర్ బి 5 లో శ్రీదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్ , కాలనీవాసులు పద్మావతి గిరిజ అమ్మ, శేషు కుమారి, గుడివాడ శ్రీనివాసరావు, శ్రీనివాస్ చారి, నరసింహా రావు, శ్రీనివాస్ రావు, జంపాల కిరణ్ సాయి, కృష్ణా రంజిత్ నరసింహ చారి, వెంపటి రాము, జూసెట్టి రామకృష్ణ, సల్లోజి ఉదయ్ కుమార్, వెంపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఏసీపి



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం నరసింహస్వామి గుడి మెట్ల దగ్గర శ్రీ స్తంభాద్రి యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన దేవీ నవరాత్రులు సందర్భంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దేవీ నవరాత్రులు సందర్భంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించాము మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. 25వ సంవత్సరం సందర్భంగా సుమారు 4000 మందికి అన్నదానం జరిగింది. ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం ఎసిపి రమణమూర్తి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యూత్ అసోసియేషన్ దేవీ నవరాలతో పాటు గతంలో క్రీడలకు మంచి ప్రోత్సాహం అందిస్తూ ఇక్కడ క్రీడలు కూడా జరిగాయి యువత పెడమార్గం పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా భక్తిశ్రద్ధలతో నవరాత్రులు మంచిగా విజయవంతంగా జరుపుకొని ఇక్కడ స్తంభాద్రి యూత్ అసోసియేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం నిర్వాహకులు జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివరెడ్డి అక్కినపల్లి రామకృష్ణ ఎస్కె సైదా జాల నరసింహారావు కటుకూరి సతీష్ మట్టిపల్లి ఉపేందర్ యాదవ్ కటుకూరి ఉపేందర్ రెడ్డి అక్కినపల్లి నిరంజన్ సిహెచ్ దుర్గానాథ్ దెందే సాయి మాధవ్ కొప్పుల నరసింహారావు ఎస్డి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ ఉద్యోగి కట్ట కృష్ణకు ఘన సన్మానం

### ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** స్థానిక జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న కట్ట కృష్ణ ( ఈ.పి.జీ.హెచ్ ) ను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట కృష్ణ బదిలీ కోల్ ఫిల్లర్ గా ఉద్యోగ ప్రస్థానం సింగరేణిలో సుమారు 34 సంవత్సరాలు రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ తో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన కట్ట కృష్ణ అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు.వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటేశ్వరరావు , సురేష్ , ఐ.వి రెడ్డి , నాయకులు మురళి , పొట్టి కిరణ్ , కిషనరావు , కాటమనేని శ్రీధర్ , రఫీ , రాంచందర్ , వెంకట స్వామి , రాము , రషీద్ , మంగళ గిరి శ్రీను , రవి , రాజేందర్ , చాంద్ , శ్రీధర్ , ఖాజా, లింగమూర్తి , షరీఫ్ , గౌస్ , సంతోష్ , మాలోత్ అశోక్ , పవన్ , బాలకృష్ణ , బాలు , సాధిక్ , దాసరి శ్రీను , జనగాం శ్రీను ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ‘ఆర్ఎస్ఎస్’ లక్ష్యం





### జిల్లా సామాజిక సమరసత సంయోజక్ డా. కిషోర్ రెడ్డి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ‘ఆర్ఎస్ఎస్’ లక్ష్యమని జిల్లా సామాజిక సమరసత సంయోజక్ డా. కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం బోనకల్ మండల కేంద్రంలో స్థానిక గంగుల పిచ్చేశ్వరరావు నివాసంలో విజయ దశమి ఉత్సవాలను నిర్వహించారు.డా. కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వంద సంవత్సరాల కింద ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తూ ఎంతో మంది యువకులను దేశ భక్తులుగా తయారు చేసిందన్నారు. వందేళ్ల ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు, నిషేధాలను ఎదుర్కొందన్నారు. దేశంలో ఎక్కడ ఏదైనా ప్రకృతి, విపత్తులు సంభవించినా ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా సేవలు అందిస్తుందని తెలిపారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. దేశాభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల ప్రముఖ్ గంగుల పిచ్చేశ్వరరావు, స్వయంసేవకులు రేగళ్ల కిషోర్, మెట్టెల నాగరాజు ఎం పరుశురాం, ప్రదీప్ శివరాం ఉదయ్, బ్రహ్మం, జనార్ధన్ రెడ్డి ప్రదీప్ చౌదరి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరాచకాలు దౌర్జన్యాలు పెచ్చు మీరిపోయాయి..

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, చంద్రావతి,జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో**






**ఖమ్మం, సూర్య ప్రతినిధి :** కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయాయని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,కమల్ రాజ్,ఉప్పల వెంకట రమణ,ఖమర్,బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.

## శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్





**ఖమ్మం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో కుమారి సంగెపు లక్ష్మీసాహితి మరియు పోనుగోటి ఉపేందర్‌కి సత్కారం**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన గ్రూపు 1 2 పరీక్షలలో ఉత్తీర్ణులై గ్రూపు వన్ లో డీఎస్పీగా నియామకమైనటువంటి వైరా పట్టణం శ్రీ సంగెపు వెంకటేశ్వర్లు కవిత దంపతుల పుత్రిక కుమారి సంగేపు లక్ష్మీసాహితిని కలిసిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు కుమారి సంగెపు లక్ష్మీసాహితిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విధి నిర్వహణలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని అందరిలో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇటీవల ఫలితాలు వెలువడిన గ్రూపు 2 పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ఎస్సైగా నియామకం పొందిన చింతకాని మండలం చింతకాని గ్రామానికి చెందిన పొనుగోటి శ్రీను భాగ్యమ్మ దంపతుల కుమారుడు పొనుగోటి ఉపేందర్ ని కలిసిన దక్ష ప్రజాపతి సొసైటీ ముఖ్య నాయకులు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పొనుగోటి ఉపేందర్ ని అభినందిస్తూ శాలువాతో సత్కరించి విధి నిర్వహణలో భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ సొసైటీ గౌరవాధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలా సాగరపు ప్రసాద్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి. కుల పెద్దలు గుమ్మడిదల వెంకటనారాయణ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య పాల్గొని అభినందించారు.

## రైతుల పట్ల విద్యుత్ అధికారుల నిర్లక్ష్య ధోరణి

**ఎల్ ఐ నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్న రైతులు....**





**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** పంటచేనులో ఉన్న మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ హెడ్ ఫీజు పడిపోవడంతో సమస్య చెప్పుకోవడానికి ఒక రైతు ఫోన్ చేసిన సందర్భంలో అట్టి రైతుతో పందిళ్ళపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న అధికారి నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో రైతులు అసహనానికి లోనయ్యారు. వరి పంట పొట్ట దశలో ఉండగా పందిళ్లపల్లి మున్నేటి దగ్గర ట్రాన్స్ఫార్మర్ వద్ద హెడ్ ఫీజ్ సమస్య పరిష్కారం కోసం ఫోన్ చేయగా అక్కడ పని చేస్తున్న ఎల్ఐ నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పనిచేసిన ఏ అధికారి ఇలా ప్రవర్తించలేదని ఏదైనా సమస్య చెప్పుకోవడానికి వెళితే... నేను మీ దగ్గరికి వచ్చి మీ సమస్యను పరిష్కరించాలా అని అంటూ మీ సమస్య పరిష్కరిస్తే నాకేంటి అని బహిరంగంగానే అంటున్నారని అన్నారు. ఇలా అయితే రైతులు ఎలా వ్యవసాయాలు చేస్తారని కూడా అంటున్నారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉన్నత అధికారులు ఇటువంటి నిర్లక్ష్యపు సమాధానం చెప్పే అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జవ్వాజి ఆనందరావు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించండి: రేణుక చౌదరి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మాజీ కేంద్రమంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు తెలంగాణ రాజకీయాలకు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి కి విజయదశమి సందర్భంగా ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు తన మిత్ర బృందంతో కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేణుక చౌదరి కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ రేపు పల్లెల్లో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని పోయి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో రేణుక చౌదరి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గురుబ్రహ్మం దోర్నాల వెంకటరవి తదితరులు ఉన్నారు.

## కోదండ రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమం

**రామాలయంలో రామాయణ చిత్రమాలిక**



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :** వైరా శ్రీ కోదండ రామాలయం లో ఆశ్వీజ శుద్ధ అష్టమి శ్రీ దుర్గా దేవి అవతారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శ్రీ దుర్గా దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు మాదినేని కిషోర్ మిట్టపల్లి వెంకటరమణ అను మోలు భాస్కరరావు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి అన్ని విధాల సహకరించి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు తొమ్మిది రోజులు బతకమ్మ పండగ సందర్భంగా గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిరోజు రెండు చీరలు డ్రా ద్వారా అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు ఉపాధ్యాయ ప్రముఖులు చిత్రకారులు సూర్యం గీయబడిన బాపు రామాయణ చిత్రమాలిక ప్రదర్శనను కోదండ రామాలయం రామాయణ నిర్వాహకులు మిట్టపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు దసరా వరకు ఈ చిత్రమాలిక రామాలయంలో ఉంటుందని మహిళా భక్తులు తమ పిల్లలను ఈ చిత్రమాలికలను చూపించి రామాయణ వివరాలను పిల్లలకు తెలియజేయాలని తెలిపారు ప్రతిరోజు శ్రీ సాయి వాసవి నటరాజ బృందం వారిచే శ్రీ లలిత సహస్రనామ పారాయణం చేస్తున్నారని తెలిపారు నాలుగో తారీఖు ఆశ్వీజయ శుద్ధ ద్వాదశి శనివారం అమ్మవారి శోభాయాత్ర మేళతాళాలతో అత్యంత వైభవ వేతంగా జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి ప్రముఖ ఉపాధ్యాయులు దొడ్డ వరప్రసాదరావు శ్రీరామనేని శ్రీనివాసరావు మాదినేని కిషోర్ గజ్జల కృష్ణమూర్తి రాయల అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో ఘనంగా డాక్టర్ బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలు



**వైరా రూరల్(సూర్య న్యూస్) సెప్టెంబర్30 :**దమండల పరిధిలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో డాక్టర్ బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలు గరుడేపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ చేసి, పండ్లు పలహారాలు పంచి,అన్నదాన చేశారు.ఈ సందర్భంగా గరిడేపల్లి సాయి కిరణ్ మాట్లాడుతూ,బొర్రా సుధాకర్ భగవంతుని ఆశీస్సులతో, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాబోయే తరానికి మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాళ్ల రమేష్,వెంకన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగరిడేపల్లి కిషోర్ , ఈలప్రోలు వెంకటప్పయ్య, రాచకొండ సాయి, పర్స శ్రీను,మొండ్రు బాలరాజు, వడ్లమని నిఖిల్,పటాన్ జాన్ పాషా , బెన్నీ, బత్తుల సాయి, తాళ్లూరి మనోహర్, తాళ్లూరి వెంకన్న, సన్నీ, చింతపల్లి నితిన్, షేక్ నాగుల్ మీరా, తోట శివ చందు, తదితరులు పాల్గొన్నారు.

# “రుద్రజారాణి”..ఆ గ్రామానికి ఆమె రాణి

## మరళా ఆమెకే దగ్గరున్న సర్పంచ్ పదవి

### ఎస్టి కోటాలో ఆమె ఒక్కరే అభ్యర్థి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మళ్ళీ ఆమేకే దక్కనున్న సర్పంచ్ పదవి. ఆ పంచాయితీలో యస్టిల ఓట్లు నాలుగు మాత్రమే...కానీ నాలుగు వార్డు ఎస్టి లకు రిజర్వ్ అయ్యాయి. సర్పంచ్ స్థానం కూడా ఎస్టి కి రిజర్వ్ అవడంతో ఆ గ్రామానికి ప్రధమ పౌరురాలు ఆమెనే.. మరోసారి సర్పంచ్ కిరీటం దక్కించుకోబోతున్న రాణి.. ఆమే కాకా రుద్రజారాణి. పెనుబల్లి మండల పరిధిలోని గౌరవరం పంచాయతీ ఏజెన్సీ పరిధిలో ఉంది. ఇక్కడ రిజర్వేషన్లు సర్పంచ్ పదవి ఎస్టి జనరల్ కు కేటాయించారు. ఈ పంచాయతీలో మొత్తం 1079 ఓట్లు ఉన్నాయి. అందులో ఎస్టీలకు కేవలం నాలుగు ఓట్లు మాత్రమే ఉన్నాయి. ఒకటి సర్పంచ్ పదవికి పోగా మిగిలిన మూడు ఓట్లు మాత్రమే ఉన్నాయి. ఆ పంచాయతీలో మొత్తం ఎనిమిది వార్డులు గాను నాలుగో వార్డులు ఎస్టీలకు కేటాయించారు. గతంలో 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాక రుద్రగా రాణి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా నాలుగు వార్డులకు అభ్యర్థులు లేక అట్టివార్డులను ఖాళీగానే ఉంచి నాలుగు వార్డుల తోటే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి పాలన కొనసాగించారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో సైతం అదే పరిస్థితి నెలకొని ఉంది. ఆ పంచాయతీలో ఎస్టి లో ఒక్క కుటుంబం మాత్రమే ఉంది. ఆ కుటుంబంలో మూడు ఓట్లు మాత్రమే ఉన్నాయి. ఓటర్ లిస్ట్ లో ఇంకొక ఓటు ఉన్నా ఆ ఓటరు ఎక్కడున్నారో తెలియదు. దాంతో మూడు ఓట్లు ఉన్నా ఆ కుటుంబం నుండి గతంలో ఏకగ్రీవంగా ఎన్నికైన కాకా రుద్రజా రాణి కి మరొకసారి సర్పంచ్ పదవి దక్కనుంది. అదే కుటుంబంలో ఉన్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగుతున్నారు. వారు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. దాంతో ఆ పంచాయతీలో మళ్లీ గతంలో జరిగినట్లు నాలుగు వార్డులు పోటీ చేసేందుకు అభ్యర్థులు లేక ఖాళీగా ఉండే పరిస్థితి నెలకొని ఉంది. గ్రాడ్యుయేట్ (బిఎస్సి – బిఈడి)పూర్తి చేసిన కాకా రుద్రజా రాణి మరళా సర్పంచ్ కాబోతుంది. అదృష్టం అంటే ఆమెదే అని పలువురు ఇక ముందుగానే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# వైరా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలు



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-** వైరా మున్సిపాలిటీ పరిధిలో పాత బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ గారి సోదరుడు డాక్టర్ బొర్రా సుధాకర్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూతగాని జయపాల్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగి, పర్సా రవి, టెలికాం మెంబర్ మచ్చా రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, బొర్రా గోవింద రావు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గరిదేపల్లి కిషోర్, నాళ్ళ రమేష్, ఊరుకొండ శ్రీను, మచ్చా వెంకన్న, వీరంశెట్టి సీతారాములు,సయ్యద్ అన్వర్, ఉయ్యూరి నాగేశ్వరరావు, రేచర్ల నాగేశ్వర రావు,దా ర్న ఉపేందర్, పర్సా రామకృష్ణ, రేచర్ల రాముడు, కొండా రామకృష్ణ, రేచర్ల వెంకటేష్, పాలేటి నరసింహ రావు, మోర్ శ్రీకాంత్,రాచకొండ సాయి, బుడిగి వెంకన్న,ఎదునూరి శ్రీను (బుజ్జి), మందా వెంకన్న,గరిదేపల్లి సాయి కిరణ్,హుస్సేన్, పల్లగాని, రాటకొండ రాము, లాలయ్య, చింతపల్లి బుజ్జి,లక్ష్మణ్, అర్జున్, బాలరాజు, నరేష్, ప్రవీణ్, శ్రీను, నితిన్, %=జ%, జాన్, గోపాల్, రఫీ, వినయ్, మహేష్, లోకేష్, వెంకన్న, జ్యోతి మరియు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్,ఎన్. ఎస్.యు. ఐ నాయకులు బొర్రా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేసినారు.

# 9వ రోజు (దుర్గాష్టమి) శ్రీ దుర్గా దేవి అలంకార పంచామృత అభిషేకంలో దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 30 :** శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఎస్ ఆశ్వియుజ శుద్ధ అష్టమి మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు పక్కన గల ప్రముఖ శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారు భక్తులకు మంగళవారం నాటికి దేవి శరన్నవరాత్రులలో భాగంగా 9వ రోజుగా (దుర్గాష్టమి) శ్రీ దుర్గా దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు అర్చకులు నడుమ వేదమంత్రాలు తో మారు మ్రోగే విధంగా పలువురు భక్తులను ఆకట్టుకుంటున్నాయి ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ గ్రామాల నుండి వస్తున్న అశేష భక్త జనవాహిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలను పూజించే సంస్కృతి మనది





లయన్స్ ఆధ్వర్యంలో బహుమతులు

### ఆడపడుచులు ఆత్మగౌరవ ప్రకృతి ప్రేమకు ప్రతీక బతుకమ్మ పండుగ

### డాక్టర్ కాప మురళీకృష్ణ

**వైరా సూర్య ఆర్సి :** వైరాలో సాయి మందిరంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ బతకమ్మలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వైరా క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఉన్నత్యానికి ప్రతికైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి 9 రోజులు పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి కీరొక్క పూలు తీరక రంగులతో బతకమ్మను ఆడుకొని నేడు జరుపుకునే పెద్ద బతుకమ్మగా గొప్పగా చేసుకుంటామని చెప్పారు. దేశంలో పూలతో చేసుకునే ప్రకృతి దేవతగా పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మహిళల ఆత్మ గౌరవాన్ని ప్రకృతి ప్రేమకై ప్రత్యేకగా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ అని మురళీకృష్ణ అన్నారు ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందని చెప్పారు ప్రజలందరూ వేడుకగా ఆనందోత్సవాలతో దసరా పండుగను జరుపుకోవాలని అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాది నేని సునీత ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు మొదటి బహుమతిని రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ అందించిన బహుమతిని ముఖ్య అతిథి డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా అందించారు రెండో బహుమతి రైస్ కుక్కర్ ను ఎజ్జ గాని లక్ష్మికి లగడపాటి ప్రభాకర్ రావు అందించారు మూడో బహుమతిని కళ్యాణికి జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు అందించారు. నాలుగో బహుమతి మిద్దె వెంకటరమణకు క్లబ్ సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు అందించారు. ఐదో బహుమతిని మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత వెంకటరమణకు ఆమె చేతుల మీదుగా అందించారు అనంతరం ప్రతి బతకమ్మకు కన్సిలేషన్ బహుమతులను వనమా విశ్వేశ్వరరావు ఉంద్రు శ్యాంబాబు నూకల శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు మాది నేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు మరికంటి రాంగోపాల్ మందిర కమిటీ సభ్యులు లగడపాటి బోస్ నల్లమోతు వెంకటేశ్వరరావు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు తదితరులు అందించారు .అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మను ఊరేగింపుగా నిమజ్జనం చేశారు

# అంబరానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

### తంగేడు ముస్తాబు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఏర్పాట్లు

### ఎంగిలిపువ్వు బతుకమ్మ తో ప్రారంభం సద్దుల బతుకమ్మ ముగింపు

### సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాదినేని సునీత





**వైరా సూర్య ఆర్సి:** బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుకమ్మగా గౌరవంగా ఆరాధిస్తారు ఈ ఏడాదిఆశ్వీజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ మంగళవారం ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సద్దులు బతుకమ్మ నిర్వహించారు. ఈ సద్దుల బతుకమ్మ కార్యక్రమాన్ని ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీతప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో ఉన్న సాయిబాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు వైభవంగా అంబరాన్ని అంటాయి తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మలతో మందిర ప్రాంగణంలో బతుకమ్మలతో ఆటపాటలతో మారుమోగించారు చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ రోజు మహిళలు 60 పైగా బతుకమ్మలతో ఆడి పాడి పులకించిపోయారు. తొమ్మిది రోజులు బతుకమ్మ కమిటీ సభ్యులు సునీత వాసవి రజిని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రీతి అని బతుకమ్మలతో మహిళల్లో ఆనందం నెలకొందని అన్నారు ప్రతి ఆడపడుచు ప్రకృతిని ప్రేమించడం బతుకమ్మను గౌరవించడం తద్వారా తెలంగాణ సాంప్రదాయాన్ని ఎలిగిత్తి చాటడం హర్షనీయమన్నారు విశిష్టతను వివరించి భవిష్యత్తు తరాలు వారు కూడా రాష్ట్ర సాంప్రదాయాలు కొనసాగి గల కృషి చేయాలని తెలిపారు. మందిరంలో ఎంగిలిపువ్వు బతకమ్మతో మొదలైన సంబరాలు తొమ్మిది రోజులు పట్టు ఆహ్లాదకరంగా సాగి సద్దుల బతుకమ్మతో ముగిశాయి సోమవారం సద్దుల బతుకమ్మ ముగియటంతో గంగమ్మ గుడిలోకి మహిళలు బతుకమ్మ రూపంలో ఉన్న గౌరమ్మను చేర్చారు బతుకమ్మను మహిళల తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మతో వీధుల్లో తిరుగుతూ అంగరంగ వైభవంగా చెరువు వద్దకు తీసుకెళ్లి తెలంగాణ పల్లె పాటలు బతుకమ్మ పాటలు ఆలపిస్తూ ఏడాదికి ఒక్కరోజైనా ఆడబిడ్డల పండుగ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా మహిళలు బతుకమ్మ రూపంలో ఉన్న గౌరవమాతను భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నిమజ్జనం చేశారు మందిర కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు విద్యుత్ కాంతులతో ఆహ్లాదకరంగా ఏర్పాటు చేశారు డిజె సౌండ్ లతో కోరాటాలతో మహిళలు బతుకమ్మ పాటలతో బతుకమ్మ బతుకమ్మ పోయిరావమ్మా మల్లొచ్చే ఏడు చల్లగా ఉంచమ్మ బతుకమ్మ బై బై అంటూ వచ్చే ఏడాది కలుసుకుందాం అంటూ టాటా చెప్పారు మొత్తంగా బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మ రూపంలో సోమవారం ఘనంగా ముగిశాయి

# రెండు బైక్‌లు డీకొని...

### ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో రెండు బైక్ లు డీకొని కింద పడటంతో ట్రాక్టర్ మీద నుంచి వెళ్లటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన కొచ్చేర్ల బాలకృష్ణ (35) అనే సుతారీ మేస్త్రీ రోజు మాదిరిగానే మంగళవారం పనికి వెళ్లాడు.రాత్రి ఇంటికి బైక్ పై తిరిగి వస్తుండుగా...రాజేశ్వరపురం వద్ద సాగర్ కాలువ సమీపంలోకి రాగానే నేలకొండపల్లి నుంచి కూసుమంచి వెళ్తున్న మరో బైక్ ఎదురెదురుగా వచ్చి డీకొన్నాయి.ఈప్రమాదంలో బాలకృష్ణ రోడ్డు పై పడటంతో వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ సదరు వ్యక్తి పై నుంచి వెళ్లటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో మరో బైక్ పై ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలంకు పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం, సూర్య ప్రతినిధి :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక బుర్హాన్ పురం లో శ్రీ భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళ వారం అతిథిగా హాజరై ప్రారంభించారు.తొలుత ఆయన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత లో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందన్నారు.ఆకలి తో ఉన్న వారికి అన్నదానం చేసిన కమిటీ వారిని ఆయన ఈ సందర్భం గా అభినందించారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకల భార్గవ్, లింగనబోయిన సతీష్, రాహుల్, ఉత్తేజ్, సన్నీ,కమల్, నాగబాబు, శ్రీనాథ్,సిద్దు, కిషోర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న గోదావరి

### నీట మునిగిన మిర్చి తోటలు



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** గోదావరి నది మరోసారి ఉగ్రరూపం దాల్చుతోంది. కొద్ది రోజులుగా నిలకడగా ఉన్న గోదావరి వరద క్రమంగా పెరుగుతోంది.భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరికలో గోదావరి పెరగడంతో పినపాక మండలంలోని చింతల బయ్యారం,వెంకట్రావు పేట గ్రామాల మధ్యలోని మిర్చి తోటలు గోదావరి ముంపుకు గురయ్యాయి.ఇలాగే వరద ఉధృతి కొనసాగితే మరిన్ని పంట పొలాలు నీట మునిగే అవకాశాలు ఉన్నాయి.

## 86 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)** దసింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెప్టెంబర్ మాసానికి గాను 86 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జి ఎం దుర్గం రామ్ చందర్ తెలిపారు. మంగళవారం జి ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అనంతరం సింగరేణి జి ఎం కార్యాలయంతో పాటు వివిధ డిపార్టుమెంట్ లలో సుదీర్ఘ కాలంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కంటెం సుభద్రను జి ఎం సన్మానించారు. కార్యక్రమంలో వివిధ డిపార్టుమెంట్ ల అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మను అవమానించిన మహిళ పై కేసు నమోదు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సత్తుపల్లి పోలీసులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన తడికమళ్ళ నాగమణి మంగళవారం ఫిర్యాదు మేరకు 29.వ తేదీ రాత్రి బతకమ్మ లు ఆడే సమయంలో అక్కడికి మద్యం తాగి వచ్చిన ఓ మహిళ మమ్మల్ని అందరినీ పచ్చి బూతులు తిడుతూ, ఇక్కడ నుంచి వెళ్ళిపోవాలని తన చీర పై ఎత్తి అసభ్యకరంగా బతకమ్మ చుట్టూ తిరుగుతూ బతకమ్మ పై మూత్రం పోసి మా దేవుడిని అవమాన పరిచి,తన ఇష్టం వచ్చినట్లు ఆశ్లీలంగా అసభ్యకరంగా ప్రవర్తించిన సిద్ధారం అదే గ్రామానికి చెందిన సింగపోగు కుమారి భర్త లక్ష్మయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణా సంస్కృతికి ప్రతిభింభం







**డాక్టర్ సరోజినీ పవన్ కుమార్**

**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)** – బతుకమ్మ పండుగ తెలంగాణా సంస్కృతికి ప్రతిభింభం మని ,,డాక్టర్ సరోజినీ పవన్ కుమార్ పేర్కొన్నారు.భద్రాచలం పట్టణం రాజుపేట బీసీ కాలనీలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సరోజిని పవన్ కుమార్ ,మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఆనందంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రకృతిని కాపాడుకునే భాధ్యతను గుర్తుచేస్తూ ఐక్యమత్యానికి వేదికగా నిలిచేది అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ. అని ఆమె అన్నారు . అనంతరం మహిళలతో కలిసి ఆడి పాడి ఉత్సహపర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ, దసరా తెలంగాణ సాంస్కృతికి ప్రతిభింబమని, దేశంలో, ప్రపంచదేశాల్లో స్థిరపడిన తెలంగాణా కుటుంబాలు గుణంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం షుభిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో... సామాజిక కార్యకర్త మర్లపాటి రేణుక,, మరియు కాలనీ మహిళలు.. రాజనేని సావిత్రి, మల్లెల వెంకటరమణ ,కొమరం రుక్మిణి ,నాగలక్ష్మి రామలక్ష్మి , అనంత, చాగంటి శిలువము, జయ, సామ్రాజ్యం, గజ్జల దుర్గ ,నాగమణి, ఉమా స్వప్న, ధనలక్ష్మి, సీత, సాగరిక, వరలక్ష్మి, వనజ, సుభద్ర ,జ్యోతి, దేవి తదితరులు పాల్గొన్నారు

## మెరిసిన కురుమ రత్నం

### రాబోయే కాలానికి కాబోయే డాక్టర్ కంచు హరిప్రియ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** పట్టుబట్టి చిన్ననాటి నుండి డాక్టర్ కావలనే కోరిక నేరవేర్చుకుంది కంచు హరిప్రియ.రాజపురం గ్రామానికి చెందిన కంచు హరిప్రియ ఎన్ని ఆర్థిక సమస్యలు వచ్చిన చదువు ముందు లక్ష్యం చాల చిన్నది అని నిరూపించింది.ఎంతో మంది డాక్టర్ చదువు అంటే పెద్ద చదువు అని అన్న తాను మాత్రం పట్టు బట్టి ఎక్కడ కూడా తన లక్ష్యాన్ని మర్చిపోకుండా నీట్ ఫలితాల్లో 443 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 2334 ర్యాంకు సాధించి తాను అనుకున్న ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో సీటు సాధించి అందరకి ఆదర్శంగా నిలిచింది.మొదటి కౌన్సిలింగ్ లో రాజన్న సిరిసిల్లలో ఎంబీబీఎస్ సీటు రావడంతో ధైర్యం కోల్పోకుండా రెండవ కౌన్సెలింగ్ పెట్టుకొని తాను అనుకున్న ఖమ్మం మెడికల్ కాలేజీలో సీటు సాధించింది.ఎంబిబిఎస్ సీటు రావడంతో హరిప్రియ ఆనందానికి అవధులు లేకుండా పోయినాయి.ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చదువుకోవడం అక్కడే యంబిబిఎస్ చదువుకునేందుకు అవకాశం రావడం ఉమ్మడి జిల్లా ఖమ్మం జిల్లా సొంత జిల్లాలో ఎంబీబీఎస్ సీటు రావడం చాల ఆనందంగా వుందని తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కంచు హరిప్రియ రాజపురం గ్రామం ఒక మారు మూల గ్రామంలో పుట్టి ఒక బహుజన బిడ్డగా గ్రామం సుమారు 72 సంవత్సరాల నుండి ఒక్క మహిళ విద్యార్థి కూడా ఎంబీబీఎస్ సీటు సాధించకపోవడంతో మొదటి ఎంబీబీఎస్ సీటు సాధించిన చరిత్రను ఆమె సొంతం చేసుకొని మరో నాలుగు ఐదు సంవత్సరాల్లో డాక్టర్ కంచు హరిప్రియ గా గ్రామానికి రానుంది అని గ్రామ ప్రజలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఇసుక ర్యాంపులపై దాడులు తెప్పలు ధ్వంసం చేసిన అధికారులు

### మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఇసుక ర్యాంపుల పై అధికారులు దాడులు చేశారు.మండలం లోని రామచంద్రాపురం ఏటి లో తెప్పల పై ఇసుకను తీసుకొచ్చి...ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు.విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు మూకుమ్మడి దాడులు చేశారు. మంగళవారం ఇసుక క్వారీల వద్ద కు తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో దాడులు చేశారు.అప్పటి కే ఇసుక ను లోడు చేస్తున్న మూడు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకున్నారు.తెప్పలను రెవిన్యూ సిబ్బంది ధ్వంసం చేశారు.మూడు ట్రాక్టర్లను స్థానిక పోలీసులకు అప్పగించారు.కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.ఈ దాడులో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధు, అల్లం రవికుమార్,జీపీవో లు రామదాసు,బాలరాజు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది

**ఖమ్మం సూర్య బ్యూరో :** ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బతుకమ్మల చివరి రోజు సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా పాత పాల్వంచలోని చింతలచెరువు కట్ట ,నెహ్రూ నగర్ లోని రాతి చెరువు కట్ట మీద మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆటపాటలతో వేడుకలు జరుపుకోవాలని కొత్వాల అన్నారు. మైసమ్మ తల్లి దేవాలయంలో పాత పాల్వంచ లోని మైసమ్మ తల్లి దేవాలయంలో వందలాది మంది మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,కాపర్తి వెంకటాచారి,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,అలెక్స్,మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మసనం శరత్,వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్,కరుకుల సతీష్,పాశం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మహా అన్నదానంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిర్వహిస్తున్న దసరా వేడుకల సంబరాలలో భాగంగా మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం బీఆర్ఎస్ బాధ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మెచ్చా స్వయంగా ఆయనే భక్తులకు వడ్డన నిర్వహించారు తొలుత అమ్మవారి మండప కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా కు ఘన స్వాగతం పలికి కాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు ధారా యుగంధర్, జమే దార్ బంజరు మాజీ సర్పంచ్ పాశం సుగుణ ప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు దార రుద్రరావు, కమిటీ సభ్యులు ధారా ప్రసాద్, పాల్గొనగా అమ్మవారి పీటల వద్ద దారా చంద్రశేఖర్ హారిక దంపతులు కూర్చొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న దసరా వేడుకలలో భాగంగా భక్తుల పూజలను అందుకుంటున్న అమ్మవారిని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదములను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు అశ్వరావుపేట దమ్మపేట ఎన్నికల బూత్ కమిటీ కన్వీనర్ కక్కిరాల రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, కమిటీ సభ్యులు దారా ప్రసాద్, కంభంపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి






ఇల్లందు, ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ )– విద్యుత్ వైర్లు తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇల్లందు పట్టణంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే రామాంజనేయు(50)లు అనే వ్యక్తి సోలార్ పవర్ కి సంబంధించిన పరికరాలను తెప్పించి వినియోగదారులకు అందజేస్తుంటారు. ఈ క్రమంలో జగదాంబ సెంటర్ కు చెందిన ఓ వ్యాపారి తన ఇంటి మీద సోలార్ పరికరాలను అమర్చడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. మంగళవారం ఉదయం సోలార్ పరికరాలను ఒక్కొక్కటిగా బిల్డింగ్ పైకి లాగారు. అయితే చివరి పరికరం పొడవు ఉండటంతో ఇంటి ముందు విద్యుత్ ప్రవహిస్తున్న లైన్ కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన పలువురిని విషాద ఛాయలో ముంచివేసింది. మృతుడు రామాంజనేయులకు ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు. గతంలో ఈయన సహారా పరివార్ లో ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ గా పనిచేశారు. అయితే సహారా ఎత్తివేయడంతో జీవనోపాధి కోసం సోలార్ పరికరాలను అమర్చే డీలర్ షిప్ తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా స్థానిక సిఐటియు కు చెందిన నాయకులు మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ ఇంటి ఓనర్ను అడిగారు. కేసు ఇల్లందు సిఐ టి సురేష్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతుంది. రామాంజనేయులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం జరిపించిన అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు.

# అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని గుండ్లరేవు గ్రామాకి చెందిన బోడ భరత్ దివ్య దంపతుల కుమారుని అన్నప్రాసన వేడుకకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. అన్నప్రాసన కార్యక్రమంలొ పాల్గొని చిరంజీవి శివాన్స్ ను మాజీ ఎంపీటీసీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ,చెరుకుమల్లి నవీన్ కుమార్,సోబ్బన్ని లాలయ్య,కంచిపోగు రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి- ముత్యాల విశ్వనాథం.

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచ మండలం జగన్నాథపురంలో జరిగిన యంపిటీసి పరిధి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ అక్టోబర్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సి పి ఐ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించి మంచి ఫలితాలు సాధించాలని,ప్రజల కు అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పార్టీ జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వై ఎస్ గిరి,కార్యకర్తలు లావుద్యా చందులాల్,మాళోత్ సక్రు, డి రాందాస్, యస్ రంగారావు, యస్ వెంకటరమణ, టి హార్యా,డి సీతారాం, బి హతీరాం.తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ రైతులకు సరిపడా యూరియా అందించండి - కాంపెల్లి కనకేష్ పటేల్

- కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన వసతి





పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్) - యూరియా బస్తాల కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వేచి ఉంటున్న రైతు సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఈరోజు కూడా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఆకలితో ఉన్నటువంటి రైతులు భోజనాలు చేసి భోజనాలు ఏర్పాటు చేసినటువంటి కాంపెల్లి కనకేష్ పటేల్ తాము పడుతున్న ఇబ్బందులను చూసి తమకు భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసి అయన చల్లగా ఉండాలని, భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్ని సహాయ, సహకారాలు అందించాలని, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి పక్షాన నిలబడాలని అన్నారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నానని, మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు కష్టపడి పంటలు పండిస్తేనే సమాజం లోని ప్రతి ఒక్కరికి అన్నం దొరుకుతుందని, అలాంటి రైతులే పస్తులు ఉండాల్సి వస్తే కళ్ళ ముందు చూస్తూ వారికి ఎలా సహాయం చేయకుండా ఉంటామని, భవిష్యత్తులో రైతులకి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా వారికి అండగా ఉంటానని, అలాగే సమాజంలోని పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని వారికి ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాజంలోని సహృదయం గల దాతలు రైతులకు ఏదో ఒక విధంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పాల్వంచ పట్టణ, మండలంలోని రైతులకు సరిపడా యూరియాని తక్షణమే అందించాలని యూరియా అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులకు ఒక్క బస్తా, రెండు బస్తాలు యూరియా ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని రైతులకు సరిపడా యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఈ సీజన్ లో రైతులు యూరియా కోసం అరిగోశ పడుతున్నారని, వచ్చే సీజన్ కు సరిపడా యూరియాను ముందుగానే సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని వచ్చే సీజన్ లో కూడా రైతులు ఇలాగే ఇబ్బంది పడితే ఈ ప్రభుత్వం మీద తిరుగుబాటు చేస్తారని అది గుర్తుంచుకొని భవిష్యత్తులో యూరియా కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారుముళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, మద్దిరాల అశోక్, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, పోసారపు అరుణ్, కాంపెల్లి నవీన్, ఆలీ, కూరెల్లి మురళి మోహన్, కల్తీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి

- సింగరేణి సి అండ్ ఏండిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) - కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సి అండ్ ఏండిని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముందుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫిసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిధిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాదాలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాదాల్లో శిధిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె సాబీర్ పాషా, వంగ వెంకట్, రమణమూర్తి తదితరులు వున్నారు.

# దేవి నవరాత్రుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రజాక్



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) - కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, డీ.జీ.ఎం, ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం మంగళవారం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు పాల్గొన్నారు, అలాగే ఎస్.ఓ.టు.జి.ఎం కోటిరెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్స్ హెచ్.ఓ.డి.లు అధికారులు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, బి.ఎం.ఎస్,హెచ్.ఎం.ఎస్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డీ.జీ.ఎం టీ.శ్రీకాంత్, క్రిస్టాఫర్,ఇంజనీర్స్ బి. శంకర్, టి.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఫిట్ కార్యదర్శిలు ఐఎన్టియుసి ఎం.డి సత్తార్ పాష, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి ఎం.మధు కృష్ణ,సూపర్వైసర్స్ యలమందల రవి,ఎం. వెంకట్రం, యు. రమేష్ బాబు,ఎం. రోషణ్, టెంపుల్ కమిటీ మెంబర్స్ మెంగని అశోక్, వై ఈశ్వరరావు, బింగి గోపాల్, కొప్పుల కుమార్, బాబుద్దిన్, శ్రీహరి,రాజ్ కుమార్, నాయకులు, పవన్ కుమార్ బి.ఎం.ఎస్, ఆసిఫ్ హెచ్ఎంఎస్ ఉద్యోగులు, ఎస్.ఐమంత్స్, యాకుబుద్దీన్, చందులాల్, జయరాజ్, శ్రీమన్నారాయణ, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస్, నరేష్, రమేష్, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, గుమ్మడి మురళి, ప్రవీణ్, కాజా పాషా, చంద్రశేఖర్ జడల, మహేశ్వర రావు, కళ్యాణ్, దుర్గ ప్రసాద్, వాసంతిక, ఉమా స్పందన, ఇస్మాయిల్, సముద్రాల శ్రీనివాస్, నరేష్, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్, నాయకులు, ఫిట్ కార్యదర్శిలు పాల్గొన్నారు .



# సింగరేణి స్కూల్ హెడ్మాస్టర్ పదవీ విరమణ



ఇల్లందు, ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక జెకె కాలనీ సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న బి .శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయుని సీతామాలక్ష్మి ల నాడు పదవీ విరమణ మహోత్సవం మంగళవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి నోబుల్ ప్రొఫెషన్ అని కొనియాడుతూ సింగరేణిలో 35 సంవత్సరాలు ఇరువురు విద్యావ్యాప్తి కోసం కృషి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి పాఠశాలలో నందు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, పనిచేసి సహోద్యోగుల మరియు అధికారుల మనల్ని పొంది, ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ అజ్మీర తుకారాం మాట్లాడుతూ రిటైర్ అవుతున్న ప్రధానోపాధ్యాయులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల కృషి పట్టుదల సేవలే దేశానికి వెన్నెముకని తెలిపారు. అనంతరం ఆయన రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బొద్దుల శ్రీనివాసరావు స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ,ప్రైమరీ పాఠశాల హెచ్ఎం జి ధనలక్ష్మి, రేణుక ఎన్సిసి ఆఫీసర్ రాజాగౌడ్, స్కౌట్ మాస్టర్ మహేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ..**



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్ ):-ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి నీటిమట్టం 50 అడుగులకు చేరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుందని భద్రాచలం పట్టణం ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు.మంగళవారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలను గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలు భద్రాచలం పట్టణం ప్రజల భద్రత మా ముందున్న ప్రాధాన్యత అని, అందుకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు చెరువులు వాగులు, కాలువల వద్దకు వెళ్లకూడదని, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు గోదావరి పరిసర ప్రాంతాలలో కరకట్ట, స్నాన ఘట్టాల వద్ద సరదాగా సెల్ఫీలు లేదా వీడియోలు షూట్ చేయడానికి వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోవద్దని అన్నారు. ప్రజలు నది తీరాలకు దూరంగా ఉండి అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఏమైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు.. సబ్ కలెక్టర్ కార్యాలయం భద్రాచలం 08743-232 444, వరదల కంట్రోల్ రూమ్ 7981219425, జిల్లా కలెక్టర్ కార్యాలయం పాల్వంచ 08744-241950, ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం 7995268352 వరదల కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించాలని తెలియజేశారు. ముంపు ప్రాంత ప్రజల కొరకు అధికారులు 24 గంటలు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని, వరద ఉధృతి ఎక్కువైతే ముంపునకు గురి అయ్యే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అధికారులు పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు.గోదావరి కరకట్ట ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎవరు కరకట్ట ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం గుడి ప్రాంగణంలో శివకళ్యాణం

**- దసరా, బతుకమ్మ ఉత్సవాల సందడి**
**- భారీసంఖ్యలో భక్తుల కోలాహలం**









అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )-అశ్వారావుపేట పట్టణం రామాలయం వద్ద విజయదశమి వేడుకలలో భాగంగా రామాలయం గుడి ప్రాంగణంలో శివకళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొన్నారు. వేదమంత్రాల నడుమ శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించగా, ఆలయ పరిసరాలు భక్తిగీతాలతో మార్మోగాయి. దసరా, బతుకమ్మ ఉత్సవాలు పట్టణాన్ని పండుగ వాతావరణంలో ముంచేశాయి. మహిళలు బతుకమ్మలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు. రాత్రి వేళ ఆలయ ప్రాంగణంలో దీపాలతో అలంకరించిన ఆకృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నా పెద్దా భక్తులు అందులో పాల్గొని ఆనందించారు. ఆటపాటలతో, భక్తి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందించారు. విజయదశమి, బతుకమ్మ ఉత్సవాలు కలసి అశ్వారావుపేటలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి.

# కుల రహిత సమాజం కై పోరాడుదాం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ ద్వారా దేశంలో కులరహిత సమాజంకై, ఎన్నో పోరాటాలు వేచారని ,తను, తన సహచరి సావిత్రిబాయి పూలే జీవితాంతం కులరహిత సమాజం కు, దోపిడి సమాజానికి, వ్యతిరేకంగా పోరాడారని,కులరహితసమాజముకైపోరాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఎ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ అన్నారు . మంగళవారం టేకులపల్లి లో సత్యశోదక్ 135వ జయంతిని పురస్కరించుకొని మాట్లాడారు. దేశంలో పాలక పార్టీలు ,కుల మతాలను ప్రోత్సహిస్తూ, రాజకీయ లబ్ధి పొందుతున్నాయన్నారు .దేశంలో ప్రజలు యువకులు, కార్మికులు, మేధావులు పాలకవర్గాల కుల రాజకీయాలను ,మత రాజకీయాలను అర్థం చేసుకొని, కులరహిత సమాజం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురైయే వర్గాలు రెండే ఉన్నాయన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్ ,పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా అధ్యక్షులు బోడ మంచా, శంకర్ ,వెంకట రామ్ ,బోడ మంగిలాల్, ఎట్టి నరసింహారావు, మేకల వినోద్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాక్ డైమండ్ స్టేడియం లో దసరా ఉత్సవాలు



ఇల్లందు, ఆర్సి సూర్య (మేజర్ న్యూస్)-దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 2న ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సింగరేణి గ్రౌండ్ ( బ్లాక్ డైమండ్ స్టేడియం) లో దసరా ఉత్సవాలు జరుగుతాయని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డదానియల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాబట్టి ప్రజలు అధిక సంఖ్యలోహాజరై జయప్రదం చేయాలని కోరారు. దసరా ఉత్సవాలలో భాగంగా జబర్దస్త్ పేమ్ హైపర్ ఆది, సన్నీ, కెవ్వు కార్తీక్, వినోద్, సింగర్ సిగ్మా హాజరు కానున్నట్లు, వివిధ రకాల నృత్యాలు కూడా ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా జమ్మి పూజతో పాటు పాలపిట్ట దర్శనం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, చెన్నూరి శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ పథకాలకు బ్రేక్

**మైనార్టీ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాకూబ్ పాషా**



కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్ )-రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన రెండు కొత్త పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించే వెబ్‌సైట్‌ను స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగాతాత్కాలికంగా బ్రేక్ పడిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీల అభ్యున్నతికి తీసుకొచ్చిన పథకాలలో భాగంగా, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించే "ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం", అలాగే ఫకీర్లు, దూదేకుల వంటి పేద వర్గాలకు రూ.1 లక్ష గ్రాంట్ ఇచ్చే "రేవంతన్న కా సహారా %-% మిస్కినో కే లియే" పథకాలు ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాల కోసం సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించగా, పేద వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్న సమయంలోనే సోమవారం సాయంత్రం 5గం. నుండి ఎటువంటి సమాచారం లేకుండా వెబ్‌సైట్ నిలిపివేయడంతో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు వెంటనే అధికారికంగా ప్రకటన జారీ చేయాలని కోరారు.